

# శిథిల స్వప్నాలు

అప్సర్

తలుపు తట్టిన చప్పుడయింది. కిటికీలోంచి బయటికి చూస్తున్న ఆ పసికళ్ళు చివాలున అటు తిరిగేయి. మళ్ళా వినిపించలేదా చప్పుడు. కాసేపు అటువంకే చూసి మళ్ళీ కిటికీ అద్దాల్లోంచి బయటికి చూస్తూండిపోయేడు అనూ.

తెరుచుకున్న కిటికీలోంచి వెన్నెల కొద్దికొద్దిగా లోనికొస్తోంది. ఆ చీకట్లో ఆ నేలమీద తెల్లటి అద్దం వొకటి పరిచినట్టుంది, వెన్నెల కాంతి వ్యాపించినంత దూరం అంతకుమించీ మరే వెలుగూ గదిలోలేదు. చీకటికి అలవాటుపడ్డ అతని కళ్ళకు అదేమీ కొత్తగాలేదు.

మూడేళ్ళుగా అతని పసిబతుకులో కదలిక లేదు. ఆ గదీ ఆ స్కూలూ ఇవి మాత్రమే పదకొండేళ్ళ అనూకు తెలిసినవి అంతకు మించిన లోకాలేవీ తెలీదు. కిటికీలోంచి బయటికి చూస్తున్న అతని కళ్ళు చెమర్చాయి. నీళ్ళు నిండి కళ్ళు ఎరుపెక్కాయి. గట్టిగా యేడ్వాలనిపించిందతనికి ఏడుపుని దిగమింగుకొని కింద ఆడుకుంటున్న పిల్లల వంక చూస్తూండిపోయాడు.

మళ్ళా తలుపు తట్టిన చప్పుడు వినిపించిందతనికి. ఈ సారి చాలా సేపటిదాకా తలుపు వేపు చూశాడు, కానీ వినిపించలేదా చప్పుడు

కిందికి దిగి వాళ్ళతో ఆడుకోవాలని వుంది అతనికి-కాని వెళ్ళలేడు. వెళ్ళినా చూస్తూ నిలబడ్డం తప్పితే ఆడుకోలేడు గుండె గొంతుకలో కొట్టుకుంది. టేబులుమీది ఫ్లవర్‌వాజ్ నేలకేసి కొట్టేడు.

పగిలిపోయిన గాజు ఫ్లవర్‌వాజ్‌ని చూసి చేతుల్లో ముఖం దాచుకున్నాడు పాపం, ఎంత విలవిల్లాడిపోతుందో ఫ్లవర్‌వాజ్ అనుకున్నాడు పగిలిపోయిన చోటల్లా నెత్తురు కారుతున్నట్టు ఎర్రగా భయంకరంగా కనిపించిందతనికి.

...ఏం జరిగిందో, ఏమేమి జరిగిందో ఆ రోజు... హాస్పిటల్ గోడలు, బెడ్డుబెడ్డు పక్కన ఆయాని చూసి గానీ అర్థం కాలేదతనికి అసలు ఇప్పటికీ అర్థంకాలేదు ఒకసారి గదినంతా కలయజూశాడు తన గది కానేకాదు అంతా కొత్తగా అనిపించింది. అతని తల్లో వేళ్ళుదూర్చి, తడికళ్ళతో కూచుని వుంది ఆయా...

"ఏమయింది, నేనిక్కడ ఎందుకున్నాను?" అడిగేడు భయం భయంగా మెల్లి మెల్లిగా.

"ఏంలేదు బాబూ" అని సున్నితంగా జవాబు ఇచ్చింది.

చేతిలో సిరంజి పట్టుకొని తెల్లటి బట్టల్లో నిలుచున్న నర్సు కనిపించింది "ఏం బాబూ... ఎలాగుంది?" తెల్లగా నవ్వుతూ అడిగింది నర్స్.

అప్పటిగ్గానీ అది ఆసుపత్రి అన్న సంగతి అతనికి తట్టలేదు. ఓ చిర్నవ్వులో నర్సుకు సమాధానమిచ్చేడు ఏదేదో చెబుతూ, పనికానిచ్చుకొని వెళ్ళిపోయింది నర్సు

ఆ రోజు ఆ కారుకింద తన కాలు కూడా యిలా...ఓ పెద్ద కేకేశాడు లేదు...లేదులేదు. చెదిరిపోయిన ఫ్లవర్ వాజ్ ముక్కలు కనపడకుండా వాటిపై ఓ దుప్పటి విసిరేడు. బాధను అతి కష్టం మీద అణుచుకొని మంచంమీద వాలిపోయాడు.

నిద్రపోవాలని వున్నా నిద్రపోలేకపోతున్నాడు. గదిలోకి ఎవరో మెల్లిమెల్లిగా నడిచివస్తున్నట్టు అనిపిస్తోందతనికి. భయంభయంగా దుప్పటిమీదికి లాక్కున్నాడు నిశ్శబ్దం మరీ భయపెడుతోంది. దిగ్గున లేచి పక్కనున్న స్విచ్ నొక్కేడు బల్బు వెలుగు కాస్త ధైర్యాన్నిచ్చింది. ఫేను శబ్దం మాత్రం వినిపిస్తోంది బయటగానీ, లోపలగానీ చడీచప్పుడు లేదు కిటికీలోంచి నిర్మానుష్యంగా రోడ్డు క్షణాల్లో నిశ్శబ్దం అలుముకుంది రోడ్డు అసహనంగా ముందుకు కదుల్తున్నట్టనిపించింది కాసేపు అటూ యిటూ చూసి. మళ్ళా మంచం మీద వాలేడు అనూ

"కమ్లా!" ఉన్నట్టుండి గట్టిగా అరిచేడు మెల్లిమెల్లిగా పక్కనున్న స్విచ్‌బోర్డుమీదికి చేతులు పోనిచ్చి, బెల్ నొక్కేడు మళ్ళా కేకేశాడు. మళ్ళా స్విచ్ నొక్కేడు

"ఏమిటి బాబూ?" అంటూ గదిలోకి ప్రవేశించిందో ముప్పయ్యేళ్ళ స్త్రీ నిద్రలో వున్నట్టుంది. జుట్టు చెదిరిపోయి వుంది. గొంతు అదోలా పలికింది

తడబడుతూన్న చూపులతో దేనికోసమో వెతుకుతున్నట్టు మౌనంగా వుండిపోయాడు అనూ. "ఏమిటిబాబూ?" మంచందాకా వచ్చి అడిగిందామె.

అప్పటిగ్గానీ తేరుకోలేదు అనూ మెల్లిగా గొణుగుతున్నట్టు అన్నాడు "గదిలోకి ఎవరో వచ్చారు?"


"ఎవరొస్తారు బాబూ, ఇంత రాత్రివేళ" చిన్నగా నవ్వుకొని అటూ యిటూ చూసింది కమలమ్మ ఆమెకేమీ కనిపించలేదు

"లేదు ఎవరో వచ్చారు...అలికిడి అయింది కూడా" మళ్ళా అదే కంఠస్వరంతో అన్నాడతను "చూడు. నాకు భయమేస్తోంది" మెల్లిగా అర్థిస్తున్నట్టుగా అడిగేడు.

"ఇదేమిటి" అనకుటూ, వో పక్కన పడివున్న దుప్పటిని తీసి దులిపింది కమలమ్మ. "అరే, ఫ్లవర్‌వాజ్ పగలగొట్టేశారా" అని గాజు ముక్కలన్నీ యేరి, కిటికీలోంచి రోడ్డుమీదికి విసిరి, గదినంతా శుభ్రంచేసింది.

గదిలో అటూ యిటూ తిరిగి మూలమూలలా వెతికింది కమలమ్మ ఆమెకు ఆశ్చర్యంగావుంది.

నిద్రపోవాలని వున్నా నిద్రపోలేకపోతున్నాడు. గదిలోకి ఎవరో మెల్లిమెల్లిగా నడిచివస్తున్నట్టు అనిపిస్తోందతనికి. భయంభయంగా దుప్పటిమీదికి లాక్కున్నాడు. నిశ్శబ్దం మరీ భయపెడుతోంది. లేచి స్విచ్‌నొక్కేడు.



కలగానీ కనిపుంటాడనుకుంది. "ఏమీలేదు. మీరు భయపడ్తున్నారు నేనూ యిక్కడ్డే పడుకుంటా నుండండి" అని తలుపు వేసుకొని వెళ్ళిపోయిం దామె ఆమె మెట్లుదిగుతూన్న చప్పుడు అతనికి భయాన్ని కలిగించింది వణికిపోతున్న చూపులను ఇంకోవేపు తిప్పుకున్నాడు

"...జాగ్రత్త...ఎటూ వెళ్ళమాకు......" తలుపుతీసి తలుపుదగ్గిరే నిలబడి. హెచ్చరించి వెళ్ళిపోయింది తల్లి ... మమ్మి ... ఎక్కడుంది మమ్మి...ఈ రాత్రి రాననికదా చెప్పివెళ్ళింది! తలుపువేపు చూశాడతను ఇందాక కెలాగుందో ఇప్పుడూ అలాగే వుందది అతనికి ఆశ్చర్యంతో పాటు భయమూ కలిగింది మరి ఈమాట అన్న దెవరు ?

ముక్కుమీద్నుంచి కిందికి జారాలని ప్రయ త్నిస్తున్న కళ్ళద్దాలను ఎడమచేత్తో పెకినెడ్తున్న తల్లిరూపం అతనికి కనిపించింది క్షణం తిరిక వుండదామెకు. భోజనంచేసేవేళ కూడా తన పక్కన కమలమ్మే వుంటుంది. మరీ ఐదారేళ్ళ నుంచి అంటే వూహ తెలసొచ్చినప్పట్నుంచీ కమలమ్మ మాత్రమే అతనికి కనిపించింది వో కాలు చెడిపోయి, దాన్ని తీసివేసి, ఆపరేషన్ చేస్తున్నప్పుడూ అతనికి కమలమ్మే కనిపించింది.

నిజానికి మమ్మిని మమ్మిఅని పిలవాలని అతని కెపుడూ అనిపించలేదు. ఆమాట గుర్తొచ్చినప్పు డల్లా లోకమంటే ఇంతే గామోసు అని అసహ్య మేస్తుందతనికి. కానీ అందరి తల్లులూ ఇలా వుండరని మరో నమ్మకమూ వుంది.

ఎంత అసహ్యమయిన మనిషి! ఎందుకిలా చేస్తుంది! కమలమ్మలో వున్న మెత్తదనం, ప్రేమ రవంతయినా ఆమెలో లేవు. బళ్ళో పాఠాలు, చదివిన పుస్తకాలు 'తల్లి' పదం వనకి వో విశాల మయిన భావానికి రూపునిస్తే తన అనుభవంలో అది ఇంత ఇరుగ్గా కరుగ్గా వుంది. ఏమిటిక్కడ,

గుర్తొచ్చేడతనికి. ఎంత అదృష్టం! మూడంత స్తులమేడలేదు మురళికి. ఇంత పెద్ద తోటా లేదు. వాడికేమీలేవు అయినా అన్నీ వున్నాయి. మేడకీ. తోటకీ మాత్రమే అతను తన ఆలోచనలని పరి మితం చేసుకోలేక పోతున్నాడు. ఓ క్షణాన్న వీటన్నిటికీ నిప్పంటించాలనిపించిందతనికి.

తల దిమ్ముగా వుంది. గది తల్లక్రిందులవు తున్నట్టు వుంది. ఉప్పెనలో పడి కొట్టుకు పోతున్నట్టుంది. మళ్ళా కిటికీలోంచి బయటికి చూపులు సారించాడు. కిటికి అద్దాలమీద పగిలి పోతున్న వానచినుకులు మెత్తగా జారిపోతున్నాయి బయట అంతా మసకమసగ్గా వుంది. ఏదీ సరిగా కనిపించడం లేదు.

కళ్ళనీళ్ళు నిండి, ఏడుపొస్తోంది. అతనికి ఆశ్చర్యమేసింది. తనలోపల ఎవరో వెక్కివెక్కి ఏడుస్తున్నట్టనిపించింది ఇంత పెద్ద మేడలో వొక్కణ్ణే...ఎవరూ లేరు...అమ్మా, నాన్న... అక్కా...చెల్లీ ఎవ్వరూలేరు తను వొక్కడే... గంటకోసారి గదిలోకివచ్చి తనను చూసి వెళ్తుంది కమలమ్మ మాత్రం వ్యాపారం గొడవల్లో ఇంటి ధ్యాసే వుండదు తండ్రికి. ఊళ్ళూవూళ్ళు తిరుగు తూనే వుంటాడు. ఎప్పటికో వస్తాడు. 'జాగ్రత్తగా వుండు' అని తల్లికి మళ్లినే హెచ్చరించి వెళ్ళి పోతాడు.

అటు పక్కకు తిరిగి పడుకోబోయాడు వేగంగా తిరుగుతూన్న ఫేను రెక్కలు వూడి తనమీదికే పడుతున్నట్టు కాళ్ళూచేతులూ కడుపు లోకి దూర్చి ముడుచుకుపోయాడు భయంతో. ఒళ్ళంతా చెమట్లు కక్కుతోంది. వణుకుతూన్న ఎడమ చెయ్యి అతనికి తెలియకుండావే స్విచ్ బోర్డు మీదికి వెళ్ళి ఫేనుని ఆఫ్ చేసింది.

మళ్ళీ మళ్ళీ ఆ ఆలోచన్లు అతన్ని పిచ్చివాణ్ణి చేశాయి. కాలూ చేతులు ఆగట్లేదు కిందికి దిగి పరుగులు తీయాలనిపించింది. గొంతు నలుము

కానీ నులుముకొని వచ్చిపోవాలనిపించింది

ఇంతలో గలగలా నవ్వులు వినిపించాయి తల్లి నవ్వింది. ఆమెతోపాటు మరో మగకంఠం అదేపనిగా నవ్వుతోంది. పిచ్చివాళ్ళకుమల్లే నవ్వుకుంటున్నారువాళ్ళు. ఈ కొత్త కంఠం అతనికి ఆశ్చర్యాన్ని కలిగించలేదు. తరచూ కొత్త కంఠాలు ఈవేళప్పుడు వినిపిస్తానే వుంటాయి కానీ ఇప్పుడా శబ్దాలు అతన్ని వూపిరితీయని ప్లేస లేచి నడిచివెళ్ళగలిగితే వాళ్ళను ముక్కలు ముక్కలుగా నరికివేయాలనిపిస్తోంది ఒకసారి లేవబోయి పడిపోయాడు కూడా

బలాన్నంతా వుపయోగించి బీరువాలోని పుస్తకాలు కిందపడేశాడు. వాళ్ళ నవ్వుల్లో కలిసి వుక్కిరిబిక్కిరయిందా శబ్దం. కప్పుకున్న దుప్పటి. వి...స్సిరివేశాడు. బెడ్డుమీది క్లాత్ నిచింపి పోగులు పెట్టాడు. అంతా చిందరవందరగా వుంది కోపంతో వూగిపోతున్నాడతను చెమటల్లో తడిసిపోయింది వొళ్ళు. అవమానంతో బాధతో అసహనంతో ఆ పసికళ్ళు ఎరువెక్కాయి. రసికారుతోన్న పుండ్లయ్యాయి. అతనికేమిచేయాలో పాలుపోలేదు. చేతికి దొరికినవల్లా విసిరేశాడు.

మూసిన తలుపు మాత్రం తెరుచుకోప్లేదు. ఇప్పుడే వస్తానని వెళ్ళిన కమలమ్మ జాడలేదు. తల్లి గదిలోంచి ఏమీ వినిపించడంలేదు. ఈ నిశ్శబ్దం అతనికి వురితాడయ్యింది, తనని చిత్రవధ చేయడానికి మాత్రమే ఈ నిశ్శబ్దవాతావరణం సృష్టించింది.

కిటికీ ముందుకు జరిగికూర్చున్నాడు. బయట అంతా ప్రశాంతంగా వుంది. విసురుగా అద్దాలు పక్కకు తొలగించేడు. బయట ఎంత ప్రశాంతంగా వుందో లోలోపల అంత గందరగోళంగా వుంది వికారమయిన ఆకారాలు కొన్ని అస్పష్టంగా కదులుతున్నయి. మెరుపులా మెరిసిమాయమవుతున్నాయి గోడమీద పడుతున్న వందల నీడల్లో ఏదీ స్పష్టంగా గుర్తుపట్టలేకపోయినట్టు ప్రతీది ఒక ప్రశ్నార్థకాన్ని నిలిపి వెళ్ళిపోతోంది.

బయటి ప్రపంచం అతనికొక కల, కొండ లెక్కడం, ఇసికలో ఆడుకోవడం పూలతోటల్లో గంతులేయడం ఇవన్నీ అతనికి కలలు కిటికీ వాక్కటే అతని ప్రపంచానికి తెరుచుకున్న కన్ను. నీరసమయిన కాంతిని రాలుస్తూ నిద్రమత్తులో తూగుతున్నట్టుండే దీప స్తంభాలు. అసహనమైన వొంటరితనాన్ని మోస్తుండే నిర్మానుష వీధులు, అప్పుడప్పుడూ చుక్క తెగి పడ్డట్టు వో మనిషి నీడ, రోడ్డు పక్కన ఎండిపోయిన చేతులతో మొండిగా బతుకు ఈడుస్తున్న చెట్లు... నిద్రలేని రాత్రుళ్ళల్లో అతని ఆలోచనల నడుమ నిల్చుంటాయి.



## లంచాలు

"ఏమిటిది! ఆఫీసులో బిల్లలన్నీ తీసేశారేమిటి!" ఆశ్చర్యంగా అడిగాడు హరి, అవతారాన్ని.

"ఏముంది; లంచంగొండితనం నిర్మూలించడానికి మంత్రిగారు అమలు జేస్తున్న కొత్త పద్ధతి" చెప్పాడు అవతారం.

-కొమ్మినేని హరిప్రసాద్ (గుంటూరు)

పొద్దున లేవడంతోనే కమలమ్మ సాయంతో కాలకృత్యాలు తీర్చుకోవడం, అయిపోంగానే స్కూలుకి వెళ్ళడం కూడా అతని పసి జీవితంలో వో నిక్కృష్టమైన భాగమే. మాటి మాటికీ తన దురదృష్టాన్ని తలపోసుకొని చింతించడం తప్పించి ఇక్కా అతను సాధిస్తున్నదంటూ యేమీలేదు. సాధించడానికి కావల్సిన మానసికశక్తిని కోల్పోయాడతను. నిర్జీవంగా నిర్వేదంగా సాగిపోవడమే జీవితమయ్యింది బలంగా కాస్తున్న ఎండకు మెత్తబడిపోయిన కొమ్మలా వుంది అతని పరిస్థితి.

ఏమీ అనుకోవడం లేదు, ఏదీ స్థిరమనే నమ్మకంలేదు కనిపించిన ప్రతిదీ బురదతో నిండి అసహ్యమేస్తుంది చీకటిగా వుండడం అనే దొకటే అతన్ని బాగా ఆకర్షిస్తోంది. చీకటి అతనితో గుసగుసలాడుతున్నట్టనిపిస్తుంది. మెల్లగా భుజం తట్టి వెళ్ళిపోయే చికటి గాలులే అతని నేస్తాలయ్యాయి. రాత్రి వెచ్చెల్లో తడిసిపోయే చెట్లూ చేమలు భవనాలూ వీధులూ...కనుచూపు తాకినంత మేరా మెరుస్తూ కనిపించే రోడ్డు...రాత్రి కిటికీలోంచి జారే అతని చూపులు వాటిని తరుముకుంటూ వెళ్ళిపోతాయి. వెళ్ళివెళ్ళి ఆలోచనా వలయాల్లో ఆతన్ని వుక్కిరి బిక్కిరి చేస్తాయి. ప్రశ్నల్లో, సందేహాల్లో సమాధానాలు దొరక్క అలిసిపోతాడు అలిసిఅలిసి నిద్రలోకి జారుకుంటాడు అతనికి తెలిసినంతమటుకూ అంతా శూన్యంలా కనిపిస్తోంది.

కానీ

ఈ రాత్రి అతన్ని లోతుగా గుచ్చుకుంటోంది. ప్రపంచమంతా ఇంతేనన్న అనుమానానికి బలాన్నిస్తోంది అంతా బురద...వొట్టి బురద.. అసహ్యం...నిర్జీవం...ఉరేసుకు చచ్చిపోవాలన్నంత అసహనం...సముద్ర కెరటాల దెబ్బలు

ఉద్దేశం

—ఎవిఎమ్





**వదినా**

"ఇద్దరు ఆడవాళ్ళు కలిస్తే వదినా వదినా అని పిలుచుకుంటారు. కారణం ఏమిటి" అడిగాడు ప్రమోద్ ప్రకాష్ని.

"వదినా అని పిలుచుకుంటే ఎవరు పెద్ద అనే ప్రశ్న రాదు" చెప్పాడు ప్రకాష్.

-కొమ్మనేని (గుంటూరు

తీసి తీసి వుక్కిరిబిక్కిరై అలిసి అలిసి తల వాల్చేయాలనన్నంత అసహనం...

కిటికీలోంచి అలాగే చూపులు సారిస్తున్నాడతను. కరెంటు తీగకు వేలాడుతున్న పక్షి... తడిసి తడిసి ఎండిపోయిన కాగితం ముద్దల్లా... చచ్చిపడిన పక్షి... అందంగా కనిపిస్తోందతనికి.

దీపస్తంభం చుట్టూవున్న ఇసకలో ఇంకా పిల్లలు ఆడుకుంటున్నట్టే కనిపిస్తోందతనికి. "దిగు...దగు" అని చేతులుచాచి పిలుస్తున్నట్టనిపించింది. ఆ దీపకాంతికి మెరిసే...తో ది వాళ్ళ కాళ్ళకింద ఇసిక - పెద్దవాళ్ళెవరు అడ్డు వచ్చినా మానుకోలేనంత తన్మయత్వంలో గంతులేస్తున్నారు వాళ్ళు. ఎంత ఎగిరినా అలిసిపోని కాళ్ళు అలా ఎగురుతూనే వున్నాయ్. చేతులూపుతూ వాళ్ళు అతన్ని పిలుస్తూనే వున్నారు.

అతనూ కిటికీలోంచి చేతులూపేడు "దిగిరా... దిగిరావాలి..." అని వాళ్ళు అరచినట్టనిపించింది. వాళ్ళ చేతుల జెండాల్లాగా ఎగురుతున్నాయి. ఎగిరెగిరి ఎగిరెగిరి చేతులూపుతున్నారు. వాళ్ళని చుట్టుముట్టినకాంతి అతన్ని మరీమరీ ఆశ్చర్యంతో పడదోసింది.

ఆ క్షణాన అతనికేమీ గుర్తుకు రాలేదు. ఆ అసహ్యం, ఆ వింత వాసనలేవీ అతని లేత హృదయాన్ని నులిమివేయలేదు. ఒక ఆశ్చర్యం... ఒక ఆనందం... అతని అంతరంతరాల్లోంచి ప్రవహిస్తూ వచ్చింది. క్షణాల్లో అతని ఆవహించింది. ఇదివరకటి నిరాశానిస్పృహలు ఫట్టుమని తెగిపోయాయి. నరనరాల్లో కొత్తరక్తం వుబికింది. పెదవులు ఆనందంతో వణికిపోతున్నాయి. కళ్ళు ఆశ్చర్యంతో విడల్పవుతున్నాయి. వొళ్ళంతావూగిపోతోంది. వెన్నెల్లో ఆడుకుంటున్న పిల్లల్ని చూస్తున్న కొద్దీ అతలో ఆ ఆనందం విస్తరిస్తోంది. వాళ్ళు తనదాకా వచ్చి చేతులుచాచినట్టనిపించింది.

ఇంకో ఆలోచనకు చోటివ్వలేదతను. ఇంకో క్షణానికి అవకాశమివ్వలేదతను. ఎక్కడెక్కడో తేలిపోతున్నాడు. పక్క మీంచి ముందుకు ముందుకు జరుగుతున్నాడు. అలా జరుగుతూ జరుగుతూ ముందుకు మరీ ముందుకు వెళ్ళిపోయాడతను. క్షణం పట్టలేదు అతను రోడ్డుమీద పడిపోవడానికి. కేక వేయడానికి. నెత్తురు కాలువలు కట్టడానికి క్షణమైనా పట్టలేదు. అక్కడ ఇసక వుంది. దీపస్తంభం వుంది. వెన్నెలా వుంది. చీకటీ వుంది, కానీ పిల్లల్లేరు. అతన్ని చేతులు చాచి పిలిచిన పిల్లలెవ్వరూ లేరక్కడ.

ఇంతకుముందూ ఇప్పుడూ ఒకే ఒక నిశ్శబ్దం... దీర్ఘమయిన నిశ్శబ్దం... అక్కడ రాజ్యమేలుతోంది. క్షణాల్లో చెదిరిపోయింది ఆ నిశ్శబ్దం. నెత్తుటి కాల్వలో నిర్జీవంగా పడివున్న అతన్ని చూడడానికి గుమికూడారు జనం...

అతని పెదవిమీద అలాగే తెగిపోయిందా చిరునవ్వు. అతని కనురెప్పల కింద అసంపూర్తిగానే మిగిలిపోయిందా స్వప్నం!


Grams: TECHMINE Phone: 576

**Visveswaraiah Memorial Institute of**

***TRAINING, TECHNOLOGY & MINE SURVEYING***

**Z. P. HIGH SCHOOL ROAD, GUDUR-524 101, Nellore Dt. (A.P.)**

**ADMISSION NOTIFICATION**

అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఈ దిగువ కోర్సులలో చేరుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

**(1) Mine Surveying (Mine Surveyor's Competancy Examination)**

**(2) Mine Foreman (Foreman Competancy Examination)**

విద్యార్హతలు: 10th పాస్ (ఇంటరు, పట్టభద్రులకు ప్రాధాన్యత)

వయస్సు: 18 సం॥లు పూర్తి అయి వుండవలెను (గరిష్ఠ పరిమితి లేదు)

ఎగ్జామినేషన్ అథారిటీ: బోర్డు ఆఫ్ మైనింగ్ ఎగ్జామినేషన్స్ ధన్‌బాద్ (బీహార్)

కోర్సు కాలపరిమితి రెండు సంవత్సరములు పై ఉద్యోగములు భారతదేశములో 5000 లకు పైగా కలవు విదేశాలలో మరెన్నో! వెంటనే నెలకు రూ 1000/- పైబడు ఉద్యోగము గ్యారంటీగా పొందగలరు పై విషయములు ఎంప్లాయిమెంటు అధికారులతోను. మైనింగ్ అధికారులతోను సంప్రదించి ధృవీకరించుకొనవచ్చును

అప్లికేషన్, ప్రాస్పెక్టస్ కొరకు రూ 5/- ఎం. ఓ

**V. V. REDDY, DIRECTOR**